ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

- ప్రశాంతంగా మొదటిరోజు
- పర్యవేక్షించిన డీఐఈవో శ్రీధర్‌సుమన్
- కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు

పాలమూరు, ఫిబ్రవరి 28 : మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను డీఐఈవో శ్రీధర్‌సుమన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 33 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 11,467మందికి గానూ 11,040 మంది విద్యార్థులు హాజరుకాగా 427 మంది గైర్హాజరయ్యారన్నారు.

పాలమూరు : వాగ్దేవి కళాశాల పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

నారాయణపేట రూరల్ : పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

పాలమూరు : హాల్ టికెట్ నెంబర్లను చూసుకుంటున్న విద్యార్థినులు

జడ్చర్లలో..

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 28 : జడ్చర్లలోని ఐదు పరీక్ష కేంద్రాల్లో బుధవారం జరిగిన ఇంటర్ ఫస్టియర్ సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు 1,368 మంది విద్యార్థులు హాజరుకావాలి. కాగా 1,294 మంది పరీక్ష రాయగా 74మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 197మందికిగానూ 187మంది, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 297మందికిగానూ 291మంది, విశ్వవికాస్ జూనియర్ కళాశాలలో 373 మందికిగానూ 339మంది, వైష్ణవి జూనియర్ కళాశాలలో 311మందికిగానూ 297మంది, చైతన్య జూనియర్ కళాశాలలో 190 మందికిగానూ 180 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. కాగా పరీక్ష కేంద్రాలను పరిశీలకులు ఉమామహేశ్వర్, రవీందర్‌రెడ్డి పర్యవేక్షించారు.

నారాయణపేటలో..

నారాయణపేట రూరల్, ఫిబ్రవరి 28 : ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు సెట్ ఏ ప్రశ్నాపత్రాన్ని ఎంపిక చేయగా జనరల్ విద్యార్థులు 3,981మందికిగానూ 3,803 మంది పరీక్ష రాశారు. ఒకేషనల్‌లో 589మందికిగానూ 559 మంది హాజరైనట్లు కన్వీనర్ సుదర్శన్‌రావు తెలిపారు. డీఈసీ బృందం మద్దూర్‌లో, దామరగిద్ద, నారాయణపేటలో ఫ్లయింగ్‌స్క్వాడ్, ఉట్కూర్, మక్తల్‌లో సిట్టింగ్ స్క్వాడ్, కోస్గి, మరికల్‌లోని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 28 : అడ్డాకుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 293 మంది విద్యార్థులకు గానూ 289 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అంజన్‌కుమార్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని తాసీల్దార్ ఘన్సీరామ్ తనిఖీ చేశారు. కళాశాల అవరణలో ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, భవిత జూనియర్ కళాశాలల్లో బుధవారం ఇంటర్ మీడియట్ పరీక్షలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఊర్మిళ తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు మొత్తం 605 మంది విద్యార్థులకు గానూ 572 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 33 మంది గైర్హాజరైనట్లు పరీక్ష సూపరింటెండెంట్ సుగ్నేశ్ తెలిపారు.

15మంది గైర్హాజరు

మిడ్జిల్, ఫిబ్రవరి 28 : ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మిడ్జిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, పారమెడికల్ కళాశాల విద్యార్థులు 214 మందికి గానూ 199 మంది పరీక్ష రాయగా 15మంది గైర్హాజరైనట్లు పరీక్ష సూపరింటెండెంట్ సుగ్నేశ్ తెలిపారు.

పాలమూరు : గర్ల్స్ కళాశాలలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

మిడ్జిల్ : విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

దేవరకద్ర : హాల్‌టికెట్ నెంబర్లను చూసుకుంటున్న విద్యార్థులు

విద్యార్థులు పరీక్షలంటే భయపడొద్దు

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, ఫిబ్రవరి 28 : విద్యార్థులు పరీక్షలంటే భయపడొద్దని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం భూత్పూర్ మండలంతోపాటు నియోజకవర్గంలోని మూసాపేట, అడ్డాకుల మండలాల పదో తరగతి విద్యార్థులకు స్థానిక కేఎమ్మార్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సమక్షంలో మోటివేషన్ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రముఖ ఇంఫాక్ట్ మోటివేటర్ నాగేశ్వర్‌రావుతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఈవో రవీందర్, ఏఎంవో శ్రీను, ఎంఈవో నాగయ్య, నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్, గోవర్ధన్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీయాలి

విద్యార్థులు రూపొందించిన మారథాన్‌ను తిలకిస్తున్న ఎమ్మెలే శ్రీహరి

మక్తల్ అర్బన్, ఫిబ్రవరి 28 : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేదే సైన్స్ ఫెయిర్ అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మక్తల్‌లోని అక్షర, కేరళ, చైతన్య టెక్నో స్కూల్‌లో సైన్స్‌డే సందర్భంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించగా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను తిలకించారు. అనంతరం ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, బాలకృష్ణారెడ్డి, కరస్పాండెంట్లు ధర్మరాజు, మీరాకుమారి, నాయకులు లక్ష్మణ్, తాయప్ప, కాంగ్రెస్ నాయకులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

చొక్కంపేటలో రుద్రహోమం చేస్తున్న ఎంపీటీసీ అభిమన్యురెడ్డి

రాజాపూర్, ఫిబ్రవరి 28 : గ్రామాభివృద్ధి కోసం రేణుకాదేవి స్మారకార్థం నూతన ఆలయం, ఫంక్షన్ హాల్‌ను సొంత నిధులతో నిర్మించినట్లు ఎంపీటీసీ అభిమన్యురెడ్డి తెలిపారు. బుధవారం చొక్కంపేటలో చిందోడ్ రేణుకాదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, యాగశాల ప్రవేశం, నవగ్రహ, వాస్తుపూజ, అగ్నిప్రతిష్ఠ, రుద్ర, దుర్గా, లక్ష్మి, సరస్వతీ హోమాలు చేశారు. వేడుకలకు ఉమ్మడి దోండ్లపల్లి పంచాయతీలోని ప్రజలు తరలొచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అన్నదానం చేశారు. సాయంత్రం మేళతాళాలతో విగ్రహాలను ఊరేగించారు. కార్యక్రమంలో గిరిధర్‌రెడ్డి, నిషితరెడ్డి, మాజీ సర్పంచులు కృష్ణయ్య, సేవ్యా నాయక్, అజీమ్, రాజు, ఆంజనేయులు, మల్లేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ వస్తే దేశం దొంగల పాలే!'

ఊట్కూర్, ఫిబ్రవరి 28 : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే దేశం అదానీ, అంబానీ వంటి దోపిడీ దొంగల పాలవుతుందని కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కి 5వేల మెజారిటీని అందిస్తే ఊట్కూర్ మండలాన్ని దత్తత తీసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని వంశీచంద్‌రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, మణెమ్మ, లక్ష్మారెడ్డి, బస్వరాజ్‌గౌడ్, యజ్ఞేశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, లింగం, శేఖర్‌రెడ్డి, రహీంపాషా, కుర్షీద్, జమీర్ ఉన్నారు.

అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు

- ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

భూత్పూర్, ఫిబ్రవరి 28 : మున్సిపాలిటీ పరిధిలోని గోప్లాపూర్ సమీపంలో శ్రీశైలం నుంచి వేగంగా వస్తున్న కారు రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. బుధవారం సాయంత్రం కారులో ముగ్గురు వ్యక్తులు వస్తుండగా మల్లు సజ్జన్(50) అక్కడికక్కడే మృతి చెందాడు. కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్‌కు చెందిన మల్లు సజ్జన్ ఇండియన్ రిజర్వు బెటాలియన్ (ఐఆర్‌బీ) ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు. తీవ్రంగా గాయపడిన హన్మంతు, మల్లయ్యను జిల్లా దవాఖానకు తరలించారు.

వీరంతా కర్ణాటక బీజాపూర్‌కు చెందిన వారే. ఇందుకు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేయలేదు.

కార్యదర్శులు ప్రజలకు వారధిగా పనిచేయాలి

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 28 : పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు వారధిగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని జెడ్పీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి రాఘవేంద్రరావు సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశమై మాట్లాడారు. వేసవి దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీపీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్చి 31లోగా వందశాతం ఇంటిపన్ను వసూలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రవిచంద్ర, ఎంపీడీవో బాల్‌రెడ్డి, ఎంపీవో జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాంచు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పూర్తి సహకారం అందించాలి

- ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలి
- కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 : మహబూబ్‌నగర్ స్థానికసంస్థల నియోజకవర్గ శాసనమండలి స్థానానికి ఉపఎన్నిక నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమై మాట్లాడారు. ఎన్నికల కోడ్ నిబంధనలను పాటించాలని, ఉప ఎన్నిక షెడ్యూల్, నామినేషన్ ఫారం గురించి వారికి వివరించారు. ఉప ఎన్నికకు మార్చి 4న నోటిఫికేషన్, 11 తుది గడువు కాగా 12న నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణకు 14 వరకు గడువు ఉంటుందన్నారు. 28 ఉదయం 8నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు, 4వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైక్, వాహన అనుమతులకు తప్పనిసరిగా తమ అనుమతి పొందాలని సూచించారు. సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ కార్యదర్శి ఎండీ ఇద్రిస్, రాజేందర్‌రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ అఖిల ప్రసన్న, ఎన్నికల డీటీ జాఫర్ హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

ఒత్తిడికి గురికాకుండా చూడాలి

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా చూడాల్సిన బాధ్యత సంక్షేమ వసతిగృహాల అధికారులపై ఉందని కలెక్టర్ రవినాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో సాంఘిక సంక్షేమ ఉమ్మడి జిల్లా, వసతి గృహాల అధికారులతో సమావేశమై మాట్లాడారు. వసతి గృహాల్లో ఉంటూ విద్యనభ్యసించే విద్యార్థులు మానసికంగా స్థిరంగా, దృఢంగా ఉండే లా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. వారిలో ఆత్మహత్యా ప్రయత్నాలను నివారించుట, మానసిక స్థైర్యాన్ని ప్రోత్సహించాడానికి ఉమ్మడి జిల్లా అధికారులకు ఒక రోజు శిక్షణ అందించడం మంచి తరుణమన్నారు. వసతి గృహాల్లోకి విద్యార్థుల తల్లిదండ్రులు మీరు ఎవరు వచ్చినా నీవు ఉంచాలని ఆదేశించారు. అనంతరం క్వాలిటీ ఆఫ్ లైఫ్, మానసిక వ్యాకులత వంటి అంశాలను మనస్తత్వవేత్త లక్ష్మణ్ వివరించారు. సమావేశంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డీడీ పాండు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారులు రాంలాల్(నాగర్‌కర్నూల్), సరోజ (జోగుళాంబ గద్వాల), ఎ.సునీత(వనపర్తి), ఉమ్మడి జిల్లాల సహాయ సాంఘిక సంక్షేమ అభివృద్ధి, వసతి గృహాల అధికారులు ఉన్నారు.

ప్రకటన వాయిదా

నారాయణపేట, ఫిబ్రవరి 28 : నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం కింద ఉద్యోగ నియామకాల(కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్)కు ఈనెల 26న నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. కాగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా వేసినట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి సౌభాగ్యలక్ష్మి బుధవారం ప్రకటనలో తెలిపారు.

వ్యక్తి మృతి

మిడ్జిల్, ఫిబ్రవరి 28 : బస్సు-బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలకేంద్రంలో చోటుచేసుకున్నది. వాడ్యాల్‌కు చెందిన నర్సింహ(55) బుధవారం స్వగ్రామం నుంచి బైక్‌పై మిడ్జిల్‌కు వస్తుండగా ఎదురుగా వచ్చిన బస్సు ఢీకొట్టింది. గమనించిన స్థానికులు 108లో జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ఫేర్‌వెల్ వేడుక అదుర్స్

నృత్యం చేస్తున్న విద్యార్థులు

పాలమూరు, ఫిబ్రవరి 28 : మహబూబ్‌నగర్‌లోని లుంబినీ హైస్కూల్‌లో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో టెన్త్ విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను, చదువులో ని మేళకువలను 9వ తరగ తి విద్యార్థులకు వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతి భ కనబర్చిన వారికి పాఠశాల డైరెక్టర్ కె.లక్ష్మణ్‌గౌడ్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భూమిని కాజేశారు..!

- చంపేస్తామని బెదిరిస్తున్నరు..
- కోర్టు స్టే ఆర్డర్‌ను సైతం లెక్కచేయడం లేదు..
- న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించిన రైతు

నవాబ్‌పేట, ఫిబ్రవరి 28 : తన భూమిని అక్రమంగా పట్టా చేసుకొని భూమిలోకి వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం తీగలపల్లికి చెందిన నిరుపేద రైతు గుండా బాలస్వామి ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయమై బాధిత రైతు బుధవారం నవాబ్‌పేట పోలీసులను ఆశ్రయించి తన గోడును వెల్లబోసుకున్నాడు. బాధితుడి కథనం ప్రకారం.. బాలస్వామికి గ్రామ శివారులో సర్వే నెంబర్ 172లో తన పెద్దల నుంచి సంక్రమించిన ఎకరా 2గుంటల భూమి ఉన్నది. ఆ భూమి వారి సోదరుల నుంచి భాగ పరిష్కారం కాలేదు. కాగా 2005 సంవత్సరంలో బాలస్వామి ఓ కేసులో జైలుకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన కొంతమంది గ్రామ నాయకులు, వారి దాయాదులతో కుమ్మక్కై భూమి విక్రయానికి పథకం రచించారు. బాలస్వామికి 1.2 ఎకరాలే ఉన్నా.. 3.36 ఎకరాలు ఉన్నట్లు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆ భూమిని సుబ్బారెడ్డి అనే వ్యక్తికి విక్రయించారు. జైలు నుంచి వచ్చిన బాలస్వామి విషయం తెలుసుకొని కోర్టును ఆశ్రయించాడు. దీంతో సుబ్బారెడ్డి గతేడాది ఇదే భూమిని నితీష అనే మహిళకు విక్రయించాడు. కాగా ఈ నెల 22న కోర్టు స్టే విధించింది. దీంతో కోర్టు తీర్పు వచ్చే వరకు ఎవరూ ఆ భూమిలో వ్యవసాయం, ఇతర నిర్మాణాలు చేయొద్దని ఆదేశించింది. అయితే కొంతకాలం నుంచి భూమి కొనుగోలు చేసిన వ్యక్తులు అక్కడ వ్యవసాయం చేస్తూ, ఫామ్ హౌస్ కడుతున్నారు. ఈక్రమంలో బాలస్వామి అతడి భార్యతో కలిసి బుధవారం ఆ ప్రాంతానికి వెళ్లి కోర్టు స్టే ఆర్డర్‌ను చూపినా అక్కడున్న వ్యక్తులు లెక్క చేయకపోగా దాడి చేసేందుకు ప్రయత్నించారు. దీంతో బాలస్వామి, తన భార్య నవాబ్‌పేటకు వచ్చి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ భూమిలోకి వస్తే అంతు చూస్తాం, చంపుతామని బెదిరిస్తున్నారని బోరున విలపించారు. ఈ విషయమై ఎస్సై అభిషేక్‌రెడ్డిని వివరణ కోరగా బాలస్వామి బుధవారం ఫిర్యాదు చేశాడని, గురువారం ఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేస్తామని వెల్లడించారు.

కోర్టు స్టే ఆర్డర్ కాపీని చూపుతున్న బాలస్వామి

చోరీకి యత్నించిన బాలుడు

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 28 : మున్సిపాలిటీలోని లక్ష్మీనగర్‌కాలనీలో ఓ ఇంట్లో చోరీకి యత్నిస్తున్న బాలుడిని స్థానికులు పట్టుకున్నారు. వివరాలిలా.. బుధవారం మధ్యాహ్నం లక్ష్మీనగర్‌కాలనీలో గుర్తు తెలియని బాలుడు తాళం వేసిన ఇంటి ప్రహరీని దాటి లోపలికి వెళ్లాడు. గమనించిన కాలనీవాసులు అప్రమత్తమై సదరు బాలుడిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

విద్యార్థులు మేధాశక్తిని పెంచుకోవాలి

- మహబూబ్‌నగర్ డీఈవో రవీందర్

భూత్పూర్, ఫిబ్రవరి 28 : విద్యార్థులు మేధాశక్తిని పెంచేందుకు ప్రయత్నించాలని జిల్లా విద్యా శాఖాధికారి రవీందర్ కోరారు. బుధవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రయోగాలను ప్రదర్శించగా వాటిని డీఈవో పరిశీలించారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను చూసి డీఈవో అభినందించారు. అలాగే సైన్స్ టీచర్లను ప్రత్యేకంగా ప్రశంసించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం ఆనందమ్మ, సైన్స్ టీచర్లు రేవతి, లక్ష్మి, ఉపాధ్యాయ బృందం రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, రఘురాంరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న డీఈవో అబ్దుల్ ఘని

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

ఊట్కూర్, ఫిబ్రవరి 28 : విద్యార్థులు సైన్స్‌లో రాణించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిడుగుర్తి యూపీఎస్‌లో సైన్స్ విజ్ఞాన ప్రదర్శనను ప్రారంభించారు. అదేవిధంగా జెడ్పీ బాలికోన్నత పాఠశాల, చిన్నపొర్ల జెడ్పీహెచ్ఎస్, అవుసలోనిపల్లి ప్రాథమికోన్నత, మల్లేపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమం లో ఎంఈవో వెంకటయ్య, ఏఎంవో విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుడిగండ్ల ప్రాథమిక పాఠశాలలో..

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 28 : మండలంలోని గుడిగండ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సైన్స్ డేలో పాల్గొని అబ్బురపరిచే ప్రదర్శనలను ఆవిష్కరించారు. చిట్టి చేతులతో మానవుని గుండె ఏవిధంగా పనిచేస్తుంది అనే అంశంతోపాటు వాటర్ ప్యూరిఫికేషన్ వల్ల ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుందనే ప్రాజెక్టుతోపాటు పలు ఆవిష్కరణలను డెమో రూపంలో తోటి వారికి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 28 : పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. హెచ్ఎం దత్తూచౌదరి విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి అభినందించారు. అనంతరం విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆచార్యులు, మాతాజీలు పాల్గొన్నారు.

సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలి

పాలమూరు, ఫిబ్రవరి 28 : దేశ ఆర్థిక అభివృద్ధి, మానవ మనుగడకు శాస్త్ర సాంకేతిక విజ్ఞానం అత్యంత ప్రాముఖ్యమైనదని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం కళాశాలలో ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో మాట్లాడారు. విద్యార్థులు డిగ్రీ తర్వాత సైన్స్ రంగంలో ఆసక్తిని పెంపొందించుకుని ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన మైనింగ్ అండ్ జియాలజీ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాన్ని లక్ష్యంగా చేసుకొని ముందుకు వెళ్తేనే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. అనంతరం ఎన్టీఆర్ జీడీసీ ఉమెన్ కప్ 2023-24 పేరుతో ప్రారంభించిన క్యారం బోర్డు పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గంగాధర్, అమీనా ముంతాజ్ జహన్, భౌతికశాస్త్ర విభాగాధిపతి సురయా జబీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సైన్స్‌తోనే మానవ మనుగడ

నారాయణపేట, ఫిబ్రవరి 28 : సైన్స్ లేకుండా మానవ జీవితం ముందుకు సాగదని మైనారిటీ సంక్షేమశాఖ జిల్లా అధికారి మహ్మద్ అబ్దుల్ రషీద్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శనలను పరిశీలించి ప్రశంసించారు. ఈ సందర్భంగా సైన్స్ టీచర్లను సన్మానించారు. అదేవిధంగా కృష్ణ గోకులం పాఠశాలలో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఖాజా మహబూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, ఫిబ్రవరి 28 : మండలకేంద్రంలోని క్రాంతి విద్యామందిర్‌లో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ నారాయణ, హెచ్ఎం నర్సింహులు, మాజీ సర్పంచ్ సిద్ధూచౌహాన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భూత్పూర్ : జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సైన్స్ ప్రయోగాలను పరిశీలిస్తున్న డీఈవో రవీందర్

జడ్చర్ల మండలంలో..

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 28 : జడ్చర్ల మండలంలోని బాదేపల్లి జెడ్పీ బాలుర హైస్కూల్‌లో విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే పెద్ద ఆదిరాల జెడ్పీహైస్కూల్‌లో విద్యార్థులు తయారుచేసిన రాకెట్ ప్రదర్శన ఆకట్టుకున్నది. అలాగే జడ్చర్ల పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్‌ను ద్దేశించి వివిధ పరికరాలతో ప్రయోగాలు తయారుచేసి ప్రదర్శించారు. జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ కాలేజీ